## తాడిపత్రి సబ్‌డివిజన్ బాధ్యతలు ఐపీఎస్‌కు

**- శాంతి భద్రతలను చక్కదిద్దేందుకేనంటున్న పోలీసు వర్గాలు**

**- గాడితప్పుతున్న అసాంఘిక శక్తులు, గతి తప్పిన పోలీసు అధికారులపై కన్ను**


రోహిత్‌కుమార్ చౌదరి

తాడిపత్రి, జనవరి 18, ప్రభాతవార్త

జిల్లాలో అత్యంత సమస్యాత్మక పోలీసు సబ్‌డివిజన్‌గా పేరొందిన తాడిపత్రి సబ్ డివిజన్‌బాధ్యతలను పోలీసు ఉన్నతాధికారులు ఐపీఎస్ అధికారి రోహిత్‌కుమార్ చౌదరికి అప్పగించారు. 2022 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినరోహిత్ కుమార్ చౌదరి గతంలో తిరుగుబాటు నిరోధక దళం (అస్సాల్ట్ (గ్రేహౌండ్స్)లో కమాండర్‌గా విధులు నిర్వహించే వారు. ఇక్కడడీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణుడును తప్పించి ఆ బాధ్యతలను ఈ ఐపీఎస్ అధికారికి ప్రభుత్వం అప్పగించింది. తాడిపత్రి సబ్ డివిజన్‌లో జరుగుతున్న వరుస దాడులు, హత్యలు, చోరీలు, పేట్రేగుతున్న జూదం, పీడీఎస్ బియ్యం దందా, ఇసుక దందా,మట్టి మాఫియా వంటి అసాంఘీక కార్యకలాపాలను ప్రస్తుత పోలీసులు ఏ మాత్రం కట్టడి చేయలేకపోతున్నారనే విమర్శలు ఎక్కువయ్యాయి. ఇటీవల తాడిపత్రి ప్రాంతం రాజకీయ సంచలనాలకు, వివాదస్పద సంఘటనలకు వేదికగా మారి రాష్ట్రవ్యాప్త ప్రజల దృష్టి ఇటువైపు మళ్లేలా చేసింది. ఫలితంగా శాంతి భద్రతలు ప్రశ్నార్థకంగా మారాయనే అపవాదును పోలీసు శాఖ మూట కట్టుకుంది. వీటికి తోడు కొందరు పోలీసు అధికారులు అసాంఘిక శక్తుల అడుగులకు మడుగులు ఒత్తుతున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ సబ్‌డివిజన్‌లోని ఓ పోలీసు అధికారి ఏకంగా రౌడీషీటర్లతోనూ, బియ్యం దందా చేసేవారితోనూ అంటకాగుతూ అపవాదును మూట కట్టుకుంటున్నాడని, తన ఠాణాను దళారులకు ఖజానాగా మార్చేశాడని సొంత సిబ్బందితోనే విమర్శలు ఎదుర్కొంటుండటం విశేషం. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం పరిస్థితిని చక్కదిద్దడానికి ఓ ఐపీఎస్ అధికారికి బాధ్యతలు అప్పగించిందనే వాదనలు వినిపిస్తున్నాయి. గాడితప్పిన అసాంఘిక శక్తులను, గతి తప్పిన పోలీసులను కొత్తగా వచ్చిన ఐపీఎస్ అధికారి అదుపులోకి తెస్తారనే ఆశాభావం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

## గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం


పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ గురించి వివరిస్తున్న తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి

యాడికి, జనవరి 18 ప్రభాతవార్త

మండలంలోని కోన ఉప్పలపాడు, కుందనకోట గ్రామస్తులతో శనివారం ఆయా గ్రామాల్లో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ న్యూ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ గురించి వివరించారు. ఈ ప్రాజెక్ట్ రావడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులకు ఆద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా కమలపాడు రెవెన్యూ పొలంలో ప్రభుత్వ పట్టా భూముల విస్తీర్ణం 276.96 ఎకరాలు, కుందనకోట 597.72 ఎకరాలు, మొత్తం 874.70 ఎకరాల భూమి ఈ ప్రాజెక్ట్ కొరకు సర్వే చేసి రైతులకు అవగాహన కల్పించి వారితో సేకరించి అనంతరం సముపార్జించాలని ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి జెన్‌కో డిఇ ఆంజనేయులు, కమలపాడు సర్పంచు కంబగిరిస్వామి, ఆర్ఐ క్రిష్టప్ప, ఎస్ఐ రమణయ్య, గ్రామస్తులు రాముడు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలు


ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెద్దవడుగూరు, జనవరి 18 ప్రభాతవార్త

పెద్దవడగూరు మండల కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను శనివారం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావుకు ఘన నివాళులు

యాడికి, జనవరి 18 ప్రభాతవార్త


ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతిని పురస్కరించుకుని శనివారం యాడికిలో తేదేపా నాయకులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు, పలు సంక్షేమ పథకాల గురించి విరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి దడియాల ఆది, నీలకంత, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి విరాళం అందించిన సెట్స్

అనంతపురం రూరల్, జనవరి 18ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయితీలో గల పురాతన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధి కోసం శనివారం అనంతపురం కమలానగర్‌కు చెందిన సెట్స్ గ్రామ సర్పంచ్ శివశంకర్కు రూ.10116 ను అందజేశారు. ఈ సందర్భంగా కమల నగర్ కు చెందిన సేట్స్ చిన్నంపల్లి గ్రామంలోని పురాతన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కోసం తమ వంతు సహయంగా కొంత ఆర్థిక సహయంను అందించడం జరిగింద న్నారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 90వ శనివారం సందర్భంగా గంగినేని వెంకటేష్ సౌజన్య దంపతులు అభిషేక పూజా కార్య క్రమాలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకొని తీర్థ ప్రసా దాలు స్వీకరించారు.


విరాళం అందిస్తున్న దృశ్యం.

## చీపురు పట్టి రోడ్లు ఊడ్చిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి



స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చీపురు పట్టి రోడ్లు ఊడ్చి, పరిశుభ్రతపై అందర్నీ కదిలించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలోభాగంగా ఆయన ఇవాళ ఉదయం, ఓల్డ్ టౌన్‌లో పర్యటించారు. ట్రైనీ కలెక్టర్ వినూత్న, అధికారులు, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలసి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతపై ప్రజలు, సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. చెత్తను ఎత్తి ట్రాక్టర్లలో వేశారు. స్థానికంగా ఉన్న దుకాణదారులకు, తోపుడుబండ్ల వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మీరు ఎక్కడబడితే అక్కడ చెత్త, ఇతర పండ్ల వ్యర్థాలు రోడ్డుపై వేస్తే అది అపరిశుభ్రంగా మారుతుందో ఆర్థం చేసుకోవాలన్నారు. ఇక నుంచి ఇలాంటి వాటిని సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఉంటుందన్నారు. నగర పాలక సంస్థకు కొత్తగా మున్సిపల్ కమిషనర్‌గా వినూత్న రావడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో ఇప్పటికే పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విష్ణు మూర్తి, ఈఈలు సాబీర్, రాధాకృష్ణ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ నరసింహ, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, కార్పొరేటర్ జనబలం బాబా, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వాల్మీకి ఫెడరేషన్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పిఎల్ఎస్ మూర్తి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సాకే లక్ష్మి నరసింహ, మాజీ కార్పొరేటర్లు, రాజారావు, సరిపూటి రమణ, పావురాలశేఖర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ అహ్మద్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతిధి సంగా తేజస్విని, మహిళా నాయకురాలు వద్దే భవాని, కంటాదేవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైపుద్దీన్, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకన్న, రూపనగుడి రవికుమార్, మధుసూధన్ గౌడ్, ఈడిగ నాగభూషణం, హేమంత్, శిరీసాల రాంబాబు, జోగి రాజేంద్ర, మాజీ ఎంపిపి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి జాతీయీకరణ లక్ష్యాలను కొనసాగించాలి

**- జీఎస్టీ భారాన్ని తొలగించండి - ఎల్ఐసి ఉద్యోగుల సంఘం**


కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న ఉద్యోగులు

కదిరి, జనవరి 18 ప్రభాతవార్త

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కదిరి బ్రాంచ్ అధ్యక్షులు బి.షఫీఉల్లా, ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగిన 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 245 ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసిని ఏర్పాటు చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసిని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని ప్రభుత్వంపై ఉందని అన్నారు. గత 69 ఏళ్లుగా ప్రజల సొమ్ము, ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ఐసి సంస్థ, దేశ ఆర్థిక వ్యవస్థలో 51 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిందని, అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం పని చేస్తోందన్నారు. ఆరోగ్యం, బీమా ప్రతిభారతీయుడికి కనీస అవసరాలని హెల్త్, లైఫ్ ఇన్సురెన్స్ ప్రీమియంలపై జీఎస్టి భారాన్ని పూర్తిగా తొలగించాలని అన్నారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముఖలుగా ఉన్న 14 లోల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని వారు కోరారు. దేశ వ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్థాఫ్ రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కోరారు. జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేయండి :

ఎల్ఐసి దేశ వ్యాప్తంగా ప్రత్యేక వ్యాపార దినంగా జనవరి 20ని ప్రకటించిందని, ఈ పిలుపును జయప్రదం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎల్ఐసిలో పాలసీలు తీసుకోవాలని, తద్వారా తమ కుటుంబాలకు బీమా రక్షణ, దేశ ఆర్థిక వ్యవస్థకు స్వావలంభన కల్పించాలని వారు కోరారు. బీమా రక్షణకు, రాబడికి, సేవలకు, చెల్లింపులకు నికరమైన ప్రభుత్వ హామీ ఉండడం ఎల్ఐసి ప్రత్యేకతలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం


స్వచ్ఛత కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేస్తున్న మండల అధికారులు

నల్లచెరువు, జనవరి 18 ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి రఘునాథ్ గుప్త మండల సర్పంచ్ పంచరత్నమ్మ ఆధ్వర్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యమం ను చేపట్టారు.ఈ సందర్భంగా అధికారులకు, నాయకులకు అవగాహన గురించి తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం పరిశుభ్రత పరిసరాల పారిశుధ్యం వ్యక్తిగత పరిశుభ్రత ఇవన్నీ కూడా మనిషికి ఆరోగ్యంగా ఉండటానికి చాలా ముఖ్యమని ప్రభుత్వం ప్రతినెలా మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమూలు చేపడుతామని తెలియజేస్తూ అదే విధంగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి అంకిత భావంతో పనిచేయాలని ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేశారు. రైతుల గుండా స్వచ్ఛతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ శకుంతల, పంచాయితీ సెక్రెటరీ నరేష్, పంచాయితీ కార్యదర్శి కిషోర్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ రాజేశ్వరీ, స్వచ్ఛ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీత్యాగరాజ ఆరాధన

తాడిపత్రిటౌన్, జనవరి 18 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీసరస్వతి విద్యామందిరంలో స్నేహభారతి సంగీత శిక్షణాలయంలో శనివారం నిర్వాహకులు మహేష్‌స్వామి ఆధ్వర్యంలో శ్రీత్యాగరాజ 178వ ఆరాధన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేష్‌స్వామి మాట్లాడుతూ త్యాగరాజ కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో ఒకరన్నారు. త్యాగబ్రహ్మ అనే పేరుతో కూడా ప్రసిద్ధుడన్నారు. నాదోపాసన ద్వారా భగవంతున్ని తెలుసుకోవచ్చని నిరూపించిన వాగ్గేయకారుడు అన్నారు. ఆయన కీర్తనలు శ్రీరామునిపై అతనికి వున్న విశేషభక్తి, వేదాలు, ఉపనిషత్తులపై ఆయనకు వున్న జ్ఞానాన్ని తెలియపరుస్తాయని మహేష్‌స్వామి కొనియాడారు.

## బిసి వెల్ఫేర్ డిడి నిర్మలా జ్యోతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**- అంబేద్కర్ విగ్రహం ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన**


అంబేద్కర్ కూడలిలో నిర్మలా జ్యోతిని సస్పెండ్ చేయాలని ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కదిరి, జనవరి 18 ప్రభాతవార్త

అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సత్యసాయి జిల్లా బిసి వెల్ఫేర్ డిడి నిర్మలా జ్యోతిపై విజిలెన్స్ విచారణ చేపట్టి ఆమెను తక్షణమే సస్పెండ్ చేయాలని టిఎస్‌యు, ఏఐఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు నరేంద్ర, పృద్వీలు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట బిసి సంక్షేమశాఖ అధికారి నిర్మలా జ్యోతిని సస్పెండ్ చేయాలని ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర, పృద్వి, పోతులయ్యలు మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లా పరిధిలోని బిసి సంక్షేమ వసతి గృహాల్లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్ల నుంచి ఆ శాఖ ఉన్నతాధికారి అయిన నిర్మలా జ్యోతి అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. డిడి అవినీతిపై ఆధారాలతో ఇప్పటికే వివిధ పత్రికల్లో వచ్చిన అధికారులు అవినీతి అధికారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి సంఘం నాయకులు ప్రశ్నించారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి సొంత జిల్లాలో లక్షలాది రూపాయల అవినీతికి పాల్పడుతున్న అవినీతి సొర చేపపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్‌లు వెంటనే స్పందించి నిర్మలాజ్యోతి చేస్తున్న అక్రమాలపై ఆమె అక్రమ ఆస్తుపలై విజిలెన్స్, ఏసిబి విచారణ నిర్వహించి నిర్మలా జ్యోతిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకునే వరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారుతి, మురళీ, మనోజ్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీ రామారావు వర్ధంతి


రక్తదానం చేస్తున్న మండల నాయకులు

తనకల్లు, జనవరి 18 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నాయకులు కార్యక్రమంలో పెద్దఎత్తున హాజరై స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. ఆ పిమ్మట అభిమానులు, తనకల్లు మండల నాయకులు కదిరికి తరలివెళ్ళి కదిరిలో స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ బాగేపల్లి చలపతి, మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రప్రసాద్, తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్ కుమార్, పిజి మల్లికార్జున, నాగభూషణ, అశోక్, పూల రవి, వేణుగోపాల్, బాగేపల్లి అశోక్, సుబ్బయ్య. తదితరులు పాల్గొన్నారు.

## అమడగూరులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అమడగూరు, జనవరి 18 ప్రభాతవార్త

అమడగూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపిడిఒ మునియప్ప, తహశీల్దార్ అమర్నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది స్థానిక కోడూరు బస్టాండ్ నుండి పోలీసుస్టేషన్ వరకు చీపుర్లతో రోడ్లపై చెత్తాచెదారం తొలగించారు. ఎన్‌టిఆర్ వర్ధంతి నాడు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషంగా వుందని నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపియుఎస్‌పిడి సభ్యులు కాలేనాయక్, మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కడపల కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, సానివారిపల్లి రాజారెడ్డి, డీలర్లు మీసాల రాజారెడ్డి, కమ్మవారిపల్లి అంజి, ప్రసాద్, రెడ్డప్ప, ఈశ్వరయ్య, చంద్రమోహన్, గంగులప్ప, సీనియర్ నాయకులు కిష్టప్ప, నాగరాజు, నాగరాజుస్వామి, రంగయ్య, రామాంజులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరామారావుకు ఘన నివాళులు


ఎన్‌టిఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అమడగూరు, జనవరి 18 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆ పార్టీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దేశానికి తెలుగువారిని పరిచయం చేసింది స్వర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతికాలంలోనే ముఖ్యమంత్రి పదవి చేపట్టి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పేదలకు అందించిన ఘనత ఆ మహానుభావునికే దక్కుతుందన్నారు. అలాంటి మహనీయుని అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నడుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిల ఆదేశాల మేరకు మనమందరం ముందుండాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపియుఎపిడిసి సభ్యులు కాలేనాయక్, సీనియర్ నాయకులు నారాయణస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజులు, రంగా, డీలర్లు ఈశ్వరయ్య, ఖాదర్‌బాష, రాజారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రమణ, ఆదికుమార్‌రెడ్డి, రామచంద్ర, నంజిరెడ్డి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుగపురుషుడు ఎన్టీఆర్

**- ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**

ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను శనివారం ఓడీచెరువు మండల వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి రాష్ట్ర బీసి సెల్ కార్యదర్శి జెరిపిటి అంజినప్ప, కొండకమర్లలోని ఎన్టీఆర్ సర్కిల్ మీడియా కోఆర్డినేటర్ డాక్టర్ జాకీర్ అహ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజినేయులు, నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి ఇడగుట్ట ఆంజనేయులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ ఎన్టీఆర్ అంటూ నినదించారు. అనంతరం కేక్ కోసి పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. అదే విధంగా కర్నాటక రాష్ట్రం యలహంకలో స్థిరపడ్డ మండల వాసులు చెన్నకేశవులు, పాపన్న, పురుషోత్తం తదితరులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ నిజాం, సర్పంచ్‌లు రేణుకాబాయి, శంకర్‌రెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, గ్రామ సంఘం అధ్యక్షుడు గొర్ల శంకర, మాజీ సర్పంచ్ షఫీ అహ్మద్, మాజీ సింగిల్ వి ండో డైరక్టర్ ఆరీఫ్‌ఖాన్, చలపతి, మస్తానమ్మ, పీట్ల సుధాకర్, ఎద్దుల కరుణాకర్‌రెడ్డి, ఎస్ అంజిన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, ఎద్దుల శివారెడ్డి, డీలర్లు గంగులప్ప, షమూన్, గంగాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్లు రామాంజినేయులు, మనోహర్, శంకర్‌నాయక్, ఉత్తప్ప, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై నిశిత దృష్టి

ఓబుళదేవరచెరువు, జనవరి 18, ప్రభాతవార్త


రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్పీ

గ్యాంబ్లింగ్, కర్నాటక సారా, సోషల్ మీడియా, సైబర్ నేరాలు ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిశిషత దృష్టి కేంద్రీకరించామని పుట్టపర్తి డిఎస్పీ విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం డిఎస్పీ విజయ్ కుమార్ స్టేషన్‌లోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ.... జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశాల మేరకు వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించామన్నారు. స్టేషన్ కర్నాటక రాష్ట్రం సరిహద్దులో ఉడడంతో అక్రమంగా మద్యం, రేషన్ బియ్యం, గుట్కా, ఇసుక ఎక్కువగా వెళ్లే అవకాశాలు ఉండడంతో వీటి గట్టి నిఘా ఉంచాలని సిఐ నరేంద్రారెడ్డి, ఎస్సై మల్లికార్జునరెడ్డిలకు సూచించామన్నారు. అవసరమైన చోట చెక్‌పోస్టలను ఏర్పాటు చేసి నిఘా పెంచాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటరాముడు, హెడ్‌కానిస్టేబుల్లు వెంకటేష్, విజయ్‌కుమార్‌రెడ్డి, వెంకటరమణ, రమేష్ నాయక్, కానిస్టేబుల్లు లోకేష్, ప్రతాప్, కరుణాకర్‌రెడ్డి, పెద్ద కోలా అంజి, చిన్న కోలా అంజి, గోవర్ధన్, సిద్ధయ్య, మహిళా సిబ్బంది పుణ్యవతి, మున్నీ, వరలక్ష్మి, సిబ్బంది గంగులీ, బాబ్జాన్, చంద్రహాస్, సదాశివారెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలి

**స్కూల్ కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు**

తలుపుల,జనవరి 18( ప్రభాతవార్త)

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కు భారతరత్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించాలని స్కూల్ కమిటీ చైర్మన్ ఎద్దుల రాముడు డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక మూడు రోడ్ల కూడలి లో శనివారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ నాయకుడు ఎద్దుల రాముడు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే అధికారం చేపట్టాడని అధికారం వచ్చిన వెంటనే కిలో రెండు రూపాయలు బియ్యం తో పేదల ఆకలి తీర్చిన మహానుభావుడు అలాగే మహిళలకు మహిళా చట్టం బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక రాజకీయాలలో అభివృద్ధి చెందడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇతను చేసిన సేవ ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయునికి భారతరత్న ఇవ్వాలని అలాగే అధికారంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి మండలంలో అతని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న టిడిపి నాయకులు

తలుపుల,జనవరి 18 ప్రభాతవార్త

స్థానిక టిడిపి నాయకులు కదిరి పట్టణం మదనపల్లి రోడ్డులో పివిఆర్ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు శాసనసభలు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు కొవ్వూరి కొండా రెడ్డి ఆధ్వర్యం లో గాలివాండ్లపల్లి, రెడ్డివారి పల్లి పెద్దన్నావారిపల్లి గ్రామం నుండి సుమారు 70 మంది కార్యకర్తలు రక్తదాన శిబిరం కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, తెలుగుదేశం పార్టీ నాయకులు జయచంద్ర వీర భార్గవ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు ఓబుల రెడ్డి, రామకృష్ణారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

ముదిగుబ్బ, జనవరి 18 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ కూడలిలో వున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ నిరుపేద కుటుంబాలకు కూడు, గూడు, గుడ్డ కల్పించి రాష్ట్రంలోనే కాక దేశంలో సైతం తన పరిపాలనను కొనియాడేవిధంగా రాష్ట్రాన్ని పాలించారన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశ నలుమూలలా వ్యాపింపచేసి దేశంలో తెలుగువారు ఖ్యాతిని చాటి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు రమేష్‌బాబు, ముదిగుబ్బ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, అశ్వత్థరెడ్డి, తుమ్మల సూరి, తెలుగుయువత నాయకులు కోట్ల బాబీ, అన్నమనేని పుల్లప్ప పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**- ట్రాన్స్‌కో ఎస్‌సి సంపత్**

అనంతపురం కలెక్టరేట్, జనవరి 18 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌సి సంపత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కార్యాలయంలోని అన్ని శాఖల గదులను శుభ్రపరిచారు. ప్రతి నెలా మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంధంగా చేపడతామని ఎస్‌సి సంపత్ తెలిపారు.

09ATP27_09ATP27.qxd 18-01-2025 PM 10:54 Page 1



## ప్రభుత్వాసుపత్రిలో రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ నిర్మాణానికి భూమిపూజ చేసిన కలెక్టర్

**- ఆసుపత్రిను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారికి ఆదేశాలు**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త



ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 72,629 రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించ తలపెట్టిన రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఆసుపత్రి గదుల పైనుండి వచ్చే నీరు వృధా కాకుండా రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌లోకి చేరేలా నిర్వహించాలని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరిను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని అహల్లాదకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఆర్‌డీఓ శ్రీనివాస్, డ్వామా పీడీ సలీం బాషా, తహాశీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ రవిప్రసాద్, ఉపాధిహామీ ఏపీఓ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ఆవరణంలో 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్'

**- చెత్తాచెదారాన్ని శుభ్రం చేసిన డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త



ఆర్టీసీ డిపో ఆవరణంలో చెత్తా చెదారాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

ఉరవకొండ ఆర్టీసీ డిపో ఆవరణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంను నిర్వహించారు. రీజినల్ మేనేజర్ ఆదేశాల మేరకు ఎస్‌టీఐ, ఏఎంఎఫ్, టీఐ3 ఆధ్వర్యంలో దాదాపు 30 మంది డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది రెండు గంటలపాటు డిపో, ప్రయాణీకుల ప్రాంగణం ఆవరణాల్లో చెత్తా చెదారాన్ని శుభ్రం చేశారు. ఎస్‌టీఐ రమణమ్మ, ఏఎంఎఫ్ సుబ్రమణ్యం, టీఐ3 గంగాధర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్థుల గుర్తింపు సర్వేపై ఆశా కార్యకర్తలకు శిక్షణ

**-ఇంటింటి వెళ్లాలన్న రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త



ఆశా కార్యకర్తలకు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు డాక్టర్ వెంకటేష్‌నాయక్

ఈనెల 20వ తేదీ నుండి ప్రారంభమయ్యే కుష్టు వ్యాది గ్రస్థుల గుర్తింపు సర్వేపై మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీ శనివారం ఆశా కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి కుష్టు వ్యాధిగ్రస్థులను గుర్తించాలని సూచించారు. శరీరంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు ఉండటం, కనుబొమ్మలు రాలిపోవడం, చెవి, తలపై బుడిపెలు ఉండటం, కనురెప్పలు మూయలేనపోవడం లాంటి లక్షణాలు ఉంటే డాక్టర్ల వద్దకు రెఫర్ చేయాలన్నారు. సర్వేలో భాగంగా ఇంటికి వెళ్లినపుడు తల నుండి కాలి వేళ్ళ వరకు క్షుణ్ణంగా పరిశీలించి కుష్టువ్యాధి లక్షణాలను గుర్తించాలన్నారు. వెళ్లిన ప్రతి ఇంటికీ చాక్‌పీస్‌తో మార్కు వేయాలని సూచించారు. కుష్టు వ్యాధిని త్వరితగతిన గుర్తించి చికిత్స అందజేస్తే అంగవైకల్యం రాకుండా నిరోధించడానికి అవకాశాలు ఉంటాయన్నారు. వ్యాధి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, ఆరోగ్య పర్యవేక్షకులు శేఖర్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్య సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ :** పీహెచ్‌సీలో డాక్టర్ వెంకటేష్‌నాయక్ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్రాన్ని పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సజావుగా జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**- 293 మంది విద్యార్థులకుగాను 77 మంది గైర్హాజరు**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త



పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పట్టణంలోని ఎన్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగింది. లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహించిన అర్హత పరీక్షకు ఉరవకొండ సెంటర్‌కు 293 మందిని కేటాయించగా 216 మంది హాజరుకాగా 77 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష ఉదయం 11.30 గంటల నుండి మధ్యాన్నం 1.30 గంటల వరకు జరుగగా ఉదయం 9 గంటల సమయంలోనే పరీక్షా కేంద్రంవద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సందడి కనిపించింది. పరీక్షను లేపాక్షి నవోదయ నుండి వచ్చిన సెంటర్ లెవెల్ అబ్సర్వర్ షేక్ అసఫ్ అలీ పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రంవద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్రపై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, జనవరి 18 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛగా ఉండాలని, స్వర్ణాంధ్ర సాధించాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఈ పథకంపై అవగాహన కల్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్‌పై అగళి పుర వీధులపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, ఎంపిడిఓ యాదవేంద్ర, కార్యదర్శి రంగనాథ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ అబిజిత్, చంద్ర, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ కుమారస్వామి, నాయకులు రంగప్ప, సర్పంచు నరసింహమూర్తి, క్లస్టర్ఇన్‌చార్జ్ శివకుమార్, కార్యదర్శి జయరామ్, రాజు, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు కెంచు యాదవ్, జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు రమేష్, ఇనగలూరు ఆయకట్టు సంఘం అధ్యక్షులు నరసింహమూర్తి, డీలర్ రాజన్న, బసవరాజు, కరియన్న, సిగనాగప్ప, రాజన్న, భూతరాజు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

## తెలుగువాడి సత్తాను చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

**-ఉరవకొండలో చిత్రపటంతో టీడీపీ భారీ ర్యాలీ, ఘన నివాళి**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త



ఉరవకొండలోని కవితా సర్కిల్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు

తెలుగువాడి సత్తాను చాటిచెప్పిన మహనీయుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిను శనివారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహించింది. స్థానిక పార్టీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ చిత్రపటంతో పట్టణంతో ర్యాలీ నిర్వహించి కవితా హోటల్ సర్కిల్‌లో ఐమాక్స్ లైట్‌వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ పార్టీ స్థాపించిన కేవలం 8 నెలల్లోనే అధికారంలోకి తెచ్చి చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. ఆయన భౌతికంగా లేకపోయిన ప్రతి తెలుగువాడిలోనూ ఆయన సజీవంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, కార్యదర్శి మోపిడి గోవిందు, పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్లు దేవినేని పురుషోత్తం, మాజీ ఎంపీపీలు వి.సు ంకరత్నమ్మ, కె.జె.కుళ్లాయప్ప, సి.నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ పి.రాజేష్, నాయకులు ప్యారం కేశవానంద, యర్రగుంట్ల వెంకటేష్, దండా క్రిష్ణప్రసాద్, పాల గోవిందు, వేల్పుల శ్రీనివాసులు, ఎం.రామాంజినేయులు, ఎం.వరప్రసాద్, నెరమెట్ల తిప్పారెడ్డి, శంకర సుదర్శన్, ఈడిగ విశ్వనాధ్, రహంతుల్లా, పల్లా నరసింహులు, సుంకన్న, జగదీష్, బోసు, రామకృష్ణ , గమ్ ప్రభాకర్, సన్నా పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

అగళి, జనవరి 18 ప్రభాతవార్త



వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు

దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను అగళి మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ నాయకులు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యం ఇవ్వడం, కూడు గూడు గుడ్డ పథకాన్ని ప్రారంభించడంతోపాటు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్ అందించడం, జనతా వస్త్రాల పంపిణీ, మండల వ్యవస్థ లాంటి వాటికి ఈశ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి, మాజీ ఎంపిపిలు నరసింహయ్య, బసవరాజు, మాజీ ఎంపిటిసి మల్లేష్, జయరామ్, శ్రీనివాస్, రామకృష్ణప్ప, రవి తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

అగళి, జనవరి 18 ప్రభాతవార్త



వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలు ఒకప్పుడు ఎన్టీఆర్ దయ వల్లే అన్నం తిన్నారని, దానికి గుర్తుగానే అన్నదానం చేస్తున్నామని తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ ద్వారా ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ఆర్డీవో, డిప్యూటీ సీఈవో



మానవహారం లో పాల్గొన్న ఆర్డీవో జడ్పీ డిప్యూటీ సీఈవో దృశ్యం

అమరాపురం జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ వికాస్ కార్యక్రమం పై శనివారం పెనుకొండ ఆర్డీవో ఆనందకుమార్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు,నాయకులు అంగన్వాడి కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా మానవహారంగా ఏర్పడి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో విస్తృతంగా ఆరోగ్యం పై మరియు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఆర్డీవో మరియు డిప్యూటీ సీఈవోలు కోరారు. ముఖ్యంగా ప్రతి గ్రామపంచాయతీలోనూ 250 మంది కి ఒక గ్రీన్ అంబాసిడర్ ను నియమించినట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తడి పొడి బుట్టలను సద్వినియోగం చేసుకొని ఎస్ డబ్ల్యూ పిసి సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం చేశారు. అనంతరం గ్రామ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామాల వారిగా ప్రజల సమస్యలపై రేషన్ కార్డులు హౌ సైట్లు ఇతర వివరాలపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, ఈ ఓ ఆర్ డి నాగముని, ఏవో ఆరాధ్య, ఏ పీ ఓ జగదీష్, మండల కన్వీనర్ గణేష్, ఎంపీపీ ఈరన్న, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పే స్వామి, స్టూడియో హనుమంతు,పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి, అనిల్ కుమార్, లింగరాజు, తమ్మరాయప్ప,గ్రామ కార్యదర్శులు సుధాకర్, మనోహర్ శర్మ, ఈరన్న, నరేష్ బాబు, జీవన్ ,మహేష్, ఈర క్రప్ప, ఉషా గౌరమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో షెడ్యూల్ కుల ఉప వర్గీకరణ పై విచారణ

ధర్మవరం రూరల్ జనవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్ కులఉప వర్గీకరణ అంశంపై విచారణ చేయడానికి షెడ్యూల్ కులములు సంక్షేమ సాధికారక శాఖ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఏఎస్ శ్రీ రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ విచారణకు నియమించినట్టు జిల్లా షెడ్యూల్ కులములు సంక్షేమ సాధికారిక అధికారి శివరంగ ప్రసాద్ ఒ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల భారత అత్యున్నత న్యాయస్థానం పంజాబ్ రాష్ట్రం ఇతరులు వి.ఎస్ దేవేందర్ సింగ్ ఇతరులు సివిల్ అప్పీల్ నెంబర్ 2317 ఆఫ్ 2011 డబ్ల్యూ పిసి నెంబర్ 2317 ఆఫ్ 2022 కోర్టు తీర్పు వెలువరించిన ననుసరించి ఈనెల 20, 21, తారీకుల్లో ఉమ్మడి అనంతపురం చిత్తూరు జిల్లాల్లో ఏకసభ్య కమిషన్ జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు పర్యటించనున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో షెడ్యూల్ కుల ఉప వర్గీకరణ అంశంపై ఉమ్మడి జిల్లా నూతనంగా ఏర్పడిన జిల్లాలకు చెందిన వ్యక్తులు, సంస్థల నుండి కమిషన్ కు నేరుగా మెమారాండం విజ్ఞప్తులు స్వీకరించినట్లు ఆయన తెలియజేశారు.

## జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓకు ఎంపీపీ సన్మానం

అమరాపురం జనవరి 18 ప్రభాతవార్త



డిప్యూటీ సీఈఓకు ఎంపీపీ సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం మండలానికి స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమం నందు పాల్గొనడానికి విచ్చేసిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బయ్యకు అమరాపురం ఎంపీపీ ఈరన్న మరియు ఎంపీడీవో రామారావు లు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు సన్మానం చేసి మండల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలను డిప్యూటీ అభివృద్ధికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆరాధ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రను సాధిద్దాం

**-డిఎంహెచ్‌ఓ ఫైరోజా బేగం**



మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం


సత్యసాయి జిల్లా వైద్యము జనవరి 18 ప్రభాతవార్త:

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత హి సేవ లో భాగంగా శనివారం శ్రీ సత్యసాయి జిల్లా ప్రశాంతి గ్రామంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఫైరోజా బేగం తన సిబ్బందితో కలిసి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని చెత్తాచెదారం కలుపు మొక్కలను తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయంలోనే కాకుండా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అర్బన్ హెల్త్ సెంటర్లో సెకండరీ హెల్త్ ఫెసిలిటీస్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు సబ్ సెంటర్లలో ప్రతి మూడవ శనివారము నిర్వహించాలన్నారు. కార్యక్రమం అనంతరం ఆ ఫోటోలను, కంప్లైంట్స్ రిపోర్ట్ లను జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిహెచ్‌ఎస్ తిప్పేంద్ర నాయక్, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ నివేదిత, డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మ, డిప్యూటీ డెమో బాబా ఫక్రుద్దీన్, ఆఫీస్ సూపర్ ఆఫీసర్ కలందర్, గాయత్రి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు - ద్విచక్రవాహనం ఢీ

**-ఒకే కుటుంబంలోని ముగ్గురికి తీవ్రగాయాలు**

గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త



ప్రమాదంలో గాయపడిన దృశ్యం



ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

కారు, ద్విచక్రవాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అక్క చెల్లెలు అన్న తీవ్రంగా గాయపడిన సంఘటన గోరంట్ల మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని పులేరు గ్రామంలో గుడిసెలు వేసుకుని కాపురం వుంటున్న సంచార జాతుల వారు మండలంలోని కరావులపల్లి వద్ద గుడిసెలు వేసుకుని మేకలు మేపుకుంటూ జీవనం సాగించేవారు. అయితే మేకల తరలించి తన మోటర్‌సైకిల్‌పై పులేరు గ్రామానికి వస్తుండగా కరావులపల్లి సమీపంలో పుట్టపర్తి గోరంట్ల రహదారిపై గోరంట్ల వైపు నుండి పుట్టపర్తి వెళుతున్న కారు మోటర్‌సైకిల్‌ను ఢీ కొనడంతో శివమ్మ అనే 10వ తరగతి విద్యార్థి, నాగమ్మ, అంజి అనే అక్క తమ్ముడు గ్రీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని గ్రామస్తుల సహాయంతో గోరంట్ల 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి సిబ్బంది నాగేంద్ర, పైలెట్ ఈశ్వర్‌నాయక్‌లు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసంనవారిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

బత్తలపల్లి, జనవరి 18 ప్రభాతవార్త



ఎన్టీఆర్ విగ్రహం నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహా నీయుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు అని బత్తలపల్లి మండల తెలుగుదేశం పార్టీ నేతలు కొనియాడారు. మండలకేంద్రంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ తెలుగురాష్ట్రాల్లో తెలుగు ప్రజలలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన తర్వాతనే అన్ని వర్గాల వారు చట్టసభలకు వెళ్లగలుగుతున్నారన్నారు. ఎన్టీఆర్ ఆత్మ తెలుగుదేశం పార్టీతో,తెలుగు ప్రజల మధ్యనే ఎప్పటికీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, క్లస్టర్ ఇంచార్జులు కాకర్ల సురేంద్ర, నెటెం రమణ, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, సుబ్బారాయుడు, జక్కంపూడి నాగభూషణ, సంగాల సూరి, జొన్నలగడ్డ రంగానాయుడు, మండల సదాశివ, వడ్డె బొజ్జప్ప, నారాయణస్వామి, సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎం.వి చౌదరి, అయ్యప్ప, చిదంబరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**నివాళులర్పించిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి**

పెనుకొండ జనవరి 18 ప్రభాతవార్త

పట్టణంలో మాజీ ముఖ్యమంత్రిస్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ను తెలుగుదేశం నాయకులు కార్యకర్తలుఘనంగా నిర్వహించారు. హిందూపురం పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ చేసిన సంస్కరణలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు పెనుకొండ మాజీ సర్పంచ్ అశ్వర్థ నారాయణ నాయకులు నంజుండ సుబ్బరత్నమ్మ లు పాల్గొన్నారు

## ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ మాజీ మంత్రి పల్లె



ఎన్టీఆర్కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పుట్టపర్తి టౌన్ జనవరి 18 ప్రభాతవార్త

ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తామరకరామారావు అని మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వవర్ధంతి సందర్భంగా టిడిపి కార్యాలయంలో టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీపెట్టిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి ఎన్టీఆర్ వచ్చారన్నారు. బడుగుబలహీన వర్గాల వారికి రాజకీయ అవకాశాలు కల్పించి వారు ఎదగడానికి కృషి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. విలక్షణమైన నటుడిగా పరిణితి చెందిన రాజకీయ వేత్తగా సంస్కరణలకు ఆధ్యుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలను టిడిపిఅధినేత ముఖ్యమంత్రిచంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. ప్రతినాయకుడు,కార్యకర్త ఎన్టీఆర్ పూర్తితో మరింత ముందుకు పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి సామర్కోటి ఆదినారాయణ, కప్పలకొండ నారాయణస్వామి, కొత్తపల్లి జయమ్మ, నాయకులు శుభ చంద్ర మాల మనోహర్, అంబులెన్స్ రమేష్, గజ్జల వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అమరాపురం జనవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో దివంగత మహానేత ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివ రుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడు రఘు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మంజు తారక్, మాజీ ఎంపీపీలు కృష్ణమూర్తి ,రామిరెడ్డి,చంద్రశేఖర్ గుప్తా,యాంజారప్ప, కేంకేర తమ్మరాయప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగరాజు, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, డీలర్ల సంఘంఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, చెరువు సంఘం అధ్యక్షులు నరసింహమూర్తి, తిప్పే స్వామి, జిటి అనిల్ కుమార్, నిరంజన్, మంజునాథ్ రామ్మూర్తి, శివలింగప్ప, మాజీ ఎంపిటిసి రవి ప్రకాష్, ధనుంజయ, పరమేశ్వరప్ప, పులి కుంట రాజు, మాజీ సర్పంచులు ఈరన్న, శకునప్ప,, పేలుబండ రామన్న, క్లస్టర్ ఇంచార్జ్ రవి, రామకృష్ణ, కృష్ణమూర్తి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

## కుష్టి వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేద్దాం.

డి.హీరేహాళ్, జనవరి 18 ప్రభాతవార్త:

కుష్టి వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పనిచేసి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిబ్బందికి వైద్యాధికారి శ్రవణ్ సూచనలు ఇచ్చారు. శనివారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఆయన యునాని వైద్యాధికారిణి సయ్యద్ సాజిదున్నిస, సూపర్వైజర్ జి.శాంతకుమారి, ఎంఎల్ హెచ్‌పిలు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలకు కుష్టి వ్యాధి నిర్మూలనకు సిబ్బంది నిర్మల సిబ్బంది సర్వేప విధంగా చేయాలన్న అంశాలపై తెలిపారు. ఈ అవగాహనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి కుష్టి వ్యాధి నిర్మూలనపై నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టిత్మాకంగా చేపట్టిన కుష్టి వ్యాధి నిర్మూలనకు జనవరి 20 వతేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని ఈ సర్వేలో లెప్రసి వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే పద్ధతులను సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

## గోరంట్ల నడిబొడ్డున స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

**-తహశీల్దార్ మారుతిప్రసాద్, పంచాయతీ ఇఒ సుబ్రమణ్యం, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమాల్లో భాగంగా గోరంట్ల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం గోరంట్ల మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో తహశీల్దార్ మారుతి ప్రసాద్ నేతృత్వంలో తెలుగుదేశంపార్టీ, జనసేననాయకులు ప్రతిజ్ఞ కార్యక్రమా లు నిర్వహించారు. గోరంట్ల బస్టాండన వద్ద నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఇఒ సుబ్రమణ్యం, తహశీల్దార్ మారుతిప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, పచ్చ అశోక్, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, బాలకృష్ణచౌదరి, ఉత్తమరెడ్డి, నరేష్, రాజారెడ్డి, తదితరుల నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలతో తహశీల్దార్ మారుతిప్రసాద్ ప్రతిజ్ఞ చేయిస్తూ నేను నా పరిసరాలు పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత అంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి వుంటామంటూ మానహారం నిర్వహిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీలర్ శంకర, జయరాం, గట్టు చంద్రశేఖర్, నిమ్మల శ్రీధర్, మరెడ్డిపల్లి నరసింహప్ప, గాజుల వేణుగోపాల్, డీలర్ చంద్రశేఖర్, చంద్రారెడ్డి, రుషభ, చాంద్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

